TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేష నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 62 | బుధవారం 01 జులై 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## భారత నూతన ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన జనరల్ ధీరజ్ సేథ్

భారత సైన్యానికి నూతన అధిపతిగా జనరల్ ధీరజ్ సేథ్ ఈరోజు (మంగళవారం) బాధ్యతలు స్వీకరించారు. దేశ 31వ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా (జూూూ) ఆయన బాధ్యతలు చేపట్టారు.

వార్త 2లో

### తెలంగాణను ఇబ్బంది పెట్టాలన్నదే

# కేంద్రం ఆలోచన



ఎరువుల తయారీ, సరఫరా కేంద్రం పరిధిలోని అంశం

ఏ రాష్ట్రంలో కూడా ఎరువులు తయారు చేసుకోరు

ఎరువుల సరఫరా (బీజేపీ) బాధ్యత

మంత్రి పొన్నం ప్రభాకర్

2 లో..

జిల్లాలోని హుస్నాబాద్ పట్టణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 17, 18 వార్డుల్లో కొనసాగుతున్న సర్ ఓటర్ సవరణ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎరువుల తయారీ, సరఫరా కేంద్రం పరిధిలోని అంశమన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఎరువులు తయారు చేసుకోరని తెలిపారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం లేదు కాబట్టి ఉద్దేశపూర్వకంగా సరఫరాలను తగ్గించి ఇబ్బందులు సృష్టిస్తోందని ఆరోపించారు.





## ప్రధాని మోదీకి ఫోన్ చెయ్.. అమెరికా రాయబారి సర్జియో గోర్‌తో డొనాల్డ్ ట్రంప్..

భారత ప్రధాని నరేంద్ర మోదీని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన స్నేహితుడు అంటూ ప్రపంచ వేదికలపై ఇప్పటికే పలుమార్లు చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా వారి మధ్య ఉన్న స్నేహబంధాన్ని తెలియజేసే మరో ఘటన వెలుగులోకి వచ్చింది. అమెరికాలోని మయామీలో ఈ ఏడాది ఏప్రిల్ 11న ఖఖీజ 327 ఈవెంట్ జరిగింది.

2



## టీఎంసీకి షాక్.. ఆ కేసుపై అత్యవసర విచారణకు కోల్‌కతా హైకోర్టు నిరాకరణ

### భూ యాజమాన్య హక్కులు

# ఆలయాలకే ఉండాలి

అతిథిగృహాల నిర్మాణంలోనూ తిరుమల మోడల్‌నే అనుసరించాలి

నిర్మాణాలపై అధికారులకు పలు కీలక ఆదేశాలు

కుల సంఘాలకు స్థలాల కేటాయింపులపై ఒక పాలసీని సిద్ధం చేయాలి

సీఎం రేవంత్ రెడ్డి

2 లో..



స్థలాలు ఎవరికి కేటాయించినప్పటికీ, ఆయా భూములపై పూర్తి యాజమాన్య హక్కులు మాత్రం ఆలయాలకే ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమగ్ర అభివృద్ధి, భూ కేటాయింపులపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు.

### కేసీఆర్ రైతు బాంధవుడు..

# మీరు ఎప్పటికీ రైతు ద్రోహి

## సీఎంపై కేటీఆర్ విమర్శలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టార్గెట్‌గా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. ఈరోజు(మంగళవారం) హైదరాబాద్ శిల్పకళా వేదికలో సీఎం రేవంత్ రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మాజీ మంత్రి విరుచుకుపడ్డారు. 30 నెలల పాలలో రూ.30 వేల కోట్ల రైతుభరోసా నిధులను ఎగ్గొటారని, పైగా సభల పేరుతో నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ఏకంగా నాలుగు సార్లు రైతు భరోసా నిధులను ఎగ్గొట్టారని ఆరోపించారు.

వార్త 2లో



## విద్యార్థులకు ఊరట..

## ఫీజువసూళ్లపై హైకోర్టు స్టే కొనసాగింపు

2



ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు వచ్చే జులై 6వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసులో గత విచారణ సందర్భంగా జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులు అప్పటివరకు కొనసాగుతాయని న్యాయస్థానం స్పష్టం చేసింది.



2

## ఎమ్మెల్యే రాజాసింగ్‌కు భారీ ఊరట.. ఆ కేసులో నిర్దోషిగా ప్రకటించిన కోర్టు..

## తెలంగాణ మళ్లీ కెసిఆర్ చేతిలో ఉంటేనే సుభిక్షంగా ఉంటుంది

హైదరాబాద్:

సిఎం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశారని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఒక్క హామీ అయినా అమలైందా? అని రుణమాఫీ చేస్తామన్నారు..జరిగిందా? అని ప్రశ్నించారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గ బిఆర్ఎస్ జనరల్ బాడీ మీటింగ్ జరిగింది. ముఖ్య అతిథిగా హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతు ఆశీర్వాద సభ కాదని..రైతు వంచన సభ అని పెట్టుకోవాలని హరీష్ రావు ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల నాటికి మూసీ ప్రాజెక్టు పూర్తి చేస్తానని రేవంత్ రెడ్డి ఒట్టు వేశారని, రేవంత్ రెడ్డి కూడా ఉద్యమం గురించి మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. ఉద్యోగం కంటే ఉద్యమమే ముఖ్యమని శ్రీనివాస్ గౌడ్ పోరాటం చేశారని తెలియజేశారు. తెలంగాణ మళ్లీ మాజీ సిఎం కెసిఆర్ చేతిలో ఉంటేనే సుభిక్షంగా ఉంటుందని, తమ జోష్ చూస్తుంటే బిఆర్ఎస్ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని హరీష్ రావు జోష్యం చెప్పారు.



# తెలంగాణను ఇబ్బంది పెట్టాలన్నదే కేంద్రం ఆలోచన

ఎరువుల తయారీ, సరఫరా కేంద్రం పరిధిలోని అంశం

ఏ రాష్ట్రంలో కూడా ఎరువులు తయారు చేసుకోరు

ఎరువుల సరఫరా (బీజేపీ) బాధ్యత

మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట, అన్వేషనేత్రం ప్రతినిధి




జిల్లాలోని హుస్నాబాద్ పట్టణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 17, 18 వార్డుల్లో కొనసాగుతున్న సర్ ఓటర్ సవరణ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎరువుల తయారీ, సరఫరా కేంద్రం పరిధిలోని అంశమన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఎరువులు తయారు చేసుకోరని తెలిపారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం లేదు కాబట్టి ఉద్దేశపూర్వకంగా సరఫరాలను తగ్గించి ఇబ్బందులు సృష్టిస్తోందని ఆరోపించారు. ఎరువుల సరఫరా భారతీయ జనతా పార్టీ(బీజేపీ) బాధ్యత అని చెప్పుకొచ్చారు.కేంద్ర ప్రభుత్వం తయారు చేసే ఎరువులతో పాటుగా తెలంగాణలో ఉన్న ఎరువుల ఫర్టిలైజర్ ఫ్యాక్టరీని తెలంగాణ రాష్ట్రానికి అప్పగించాలని మంత్రి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎరువుల కొరత ఏర్పడితే భారతీయ జనతా పార్టీ నాయకుల ఇళ్ల ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఎరువుల కొరత విషయంలో రాష్ట్ర బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు జాగ్రత్తగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# భూ యాజమాన్య హక్కులు ఆలయాలకే ఉండాలి

అతిథిగృహాల నిర్మాణంలోనూ తిరుమల మోడల్‌నే అనుసరించాలి

నిర్మాణాలపై అధికారులకు పలు కీలక ఆదేశాలు

కుల సంఘాలకు స్థలాల కేటాయింపులపై ఒక పాలసీని సిద్ధం చేయాలి

సీఎం రేవంత్ రెడ్డి

యాదగిరిగుట్ట, అన్వేషనేత్రం ప్రతినిధి



స్థలాలు ఎవరికి కేటాయించినప్పటికీ, ఆయా భూములపై పూర్తి యాజమాన్య హక్కులు మాత్రం ఆలయాలకే ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమగ్ర అభివృద్ధి, భూ కేటాయింపులపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ భూముల పరిరక్షణ, భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన నిర్మాణాలపై అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. యాదగిరిగుట్టలో హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు భూమి కేటాయింపు విషయమై స్పందిస్తూ, సదరు ల్యాండ్‌ను ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారమే కేటాయించాలని సీఎం స్పష్టం చేశారు. అలాగే, ఆలయ పరిధిలో వివిధ మతాలకు స్థలాలు ఇచ్చే అంశంపై స్పష్టమైన, పారదర్శకమైన విధానాన్ని రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కుల సంఘాలకు స్థలాల కేటాయింపులపై కూడా నిర్దిష్ట నిబంధనలతో కూడిన ఒక పాలసీని సిద్ధం చేయాలని చెప్పారు.ఈ భూ కేటాయింపుల ప్రక్రియలో దేశంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుమలలో అనుసరిస్తున్న నిబంధనలు, విధానాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. యాదగిరిగుట్టపై భక్తుల వసతి కోసం నిర్మించతలపెట్టిన అతిథిగృహాల నిర్మాణంలోనూ తిరుమల మోడల్‌నే అనుసరించాలని పేర్కొన్నారు. కొండపై కాటేజీలు, గెస్ట్‌హౌస్‌ల నిర్మాణం చేపట్టేందుకు ఆసక్తి చూపే దాతలు, సంస్థల వివరాలతో కూడిన జాబితాను తక్షణమే రూపొందించాలని, వీరికి విడతలవారీగా నిర్మాణ అనుమతులు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. ఆలయ పరిసరాల్లో భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాలను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో ఒక ప్రత్యేక టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇక యాదగిరిగుట్ట ఆలయ పునర్నిర్మాణ పనులు, నాణ్యతపై గతంలో నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికను క్షుణ్ణంగా పరిశీలించి, దానిపై వారం రోజుల్లోగా సమగ్ర నివేదికను తనకు అందజేయాలని ముఖ్యమంత్రి అధికారులకు డెడ్‌లైన్ విధించారు

## భారత నూతన ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన జనరల్ ధీరజ్ సేథ్

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

భారత సైన్యానికి నూతన అధిపతిగా జనరల్ ధీరజ్ సేథ్ ఈరోజు (మంగళవారం) బాధ్యతలు స్వీకరించారు. దేశ 31వ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా (జూాూా) ఆయన బాధ్యతలు చేపట్టారు. జనరల్ ఉపేంద్ర ద్వివేది స్థానంలో.. కొత్త ఆర్మీ చీఫ్ కమాండ్ చేపట్టారు. ఆర్మోర్డ్ కార్ప్స్ (ట్యాంక్ రెజిమెంట్) విభాగం నుంచి ఆర్మీ చీఫ్ పదవిని అధిష్ఠించిన 7వ అధికారిగా ధీరజ్ సేథ్ రికార్డు సృష్టించారు. సౌత్ బ్లాక్ లాన్స్‌లో సైనిక సంప్రదాయాల మధ్య అధికారికంగా కొత్త ఆర్మీ చీఫ్ బాధ్యతలు స్వీకరించారు. 1986లో ఆర్మోర్డ్ కార్ప్స్‌లో కమిషన్డ్ అధికారిగా జనరల్ ధీరజ్ సేథ్ ప్రస్థానం ప్రారంభించారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద నిరోధక దళానికి కమాండర్‌గా పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఆయనకు ఉంది. సైన్యంలో కీలకమైన సదరన్ కమాండ్, సౌత్ వెస్ట్రన్ కమాండ్.. రెండింటికీ ఆర్మీ కమాండర్‌గా ధీరజ్ సేథ్ వ్యవహరించారు. రక్షణ విభాగంలో ప్లానింగ్, కేపబిలిటీ డెవలప్‌మెంట్‌లో విశేష అనుభవం.. సైన్యం ఆధునికీకరణపై ప్రత్యేక దృష్టి సారించారు.

## ప్రధాని మోదీకి ఫోన్ చెయ్.. అమెరికా రాయబారి సర్జియో గోర్‌తో డొనాల్డ్ ట్రంప్..

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

భారత ప్రధాని నరేంద్ర మోదీని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన స్నేహితుడు అంటూ ప్రపంచ వేదికలపై ఇప్పటికే పలుమార్లు చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా వారి మధ్య ఉన్న స్నేహబంధాన్ని తెలియజేసే మరో ఘటన వెలుగులోకి వచ్చింది. అమెరికాలోని మయామీలో ఈ ఏడాది ఏప్రిల్ 11న ఖఫీజ 327 ఈవెంట్ జరిగింది. ఈ సందర్భంగా భారత ప్రధాని మోదీకి ఫోన్ చేయాలని డొనాల్డ్ ట్రంప్ అనుకున్నారట. ఈ విషయాన్ని భారత్‌లోని అమెరికా రాయబారి సర్జియో గోర్ తెలిపారు.ఈ అంశాన్ని అమెరికా-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్య లీడర్‌షిప్ సమ్మిట్ వేదికగా గోర్ వెల్లడించారు. 'ఖఫీజ 327 ఈవెంట్ వేదిక వెనుక ఉన్నప్పుడు మోదీకి ఫోన్ చేద్దామని ట్రంప్ నాతో అన్నారు. ఆ సమయంలో భారత్‌లో ఉదయం 6 గంటలని, ఇది తగిన సమయం కాదని సూచించా. అయినా ట్రంప్ తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. మోదీ మేల్కొనే ఉంటారు, ఆయన కూడా నాలాగే తక్కువగా నిద్రపోతారని అన్నారు. ఆ తర్వాత ట్రంప్ వేదికపైకి వెళ్లాల్సి రావడంతో ఆ కాల్‌ను మరుసటి రోజుకు షెడ్యూల్ చేశారు' అని గోర్ తెలిపారు.ఈ ఘటన అమెరికా-భారత్ సంబంధాల్లో ఉన్న సాన్నిహిత్యాన్ని తెలియజేస్తోందని సర్జియో గోర్ చెప్పుకొచ్చారు. స్నేహం ఉన్నప్పుడు ప్రతి విషయాన్ని షెడ్యూల్ చేయాల్సిన అవసరం ఉండదని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. అలాగే ట్రంప్‌నకు భారత్‌పై ప్రత్యేక అభిమానం ఉందని, మోదీతో ఆయన సంబంధం ఇతర ప్రపంచ నేతలతో పోలిస్తే భిన్నంగా ఉంటుందన్నారు. కొంతమంది నేతలతో తాము ఫార్మల్‌గా మాత్రమే వ్యవహరిస్తామని, కానీ ప్రధాని మోదీ విషయంలో అలా ఉండదని పేర్కొన్నారు. అలాగే భారత్ పర్యటన జ్ఞాపకాలను ట్రంప్ తరచూ గుర్తు చేసుకుంటారని గోర్ తెలిపారు.ఇక అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందం చివరి దశలో ఉందని, కేవలం ఒక శాతం చర్చలు మాత్రమే మిగిలి ఉన్నాయని వెల్లడించారు. కాగా, గోర్ వ్యాఖ్యలు ట్రంప్-మోదీ మధ్య ఉన్న వ్యక్తిగత సాన్నిహిత్యాన్ని మరోసారి చర్చనీయాంశం చేశాయి.

## టీఎంసీకి షాక్.. ఆ కేసుపై అత్యవసర విచారణకు కోల్‌కతా హైకోర్టు నిరాకరణ

ఇంటర్నెట్ డెస్క్, అన్వేషనేత్రం ప్రతినిధి

తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి కోల్‌కతా హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. పార్టీ బ్యాంక్ ఖాతాల ఫ్రీజింగ్‌ను సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యవసర విచారణ జరపాలన్న టీఎంసీ విజ్ఞప్తిని న్యాయస్థానం తిరస్కరించింది.టీఎంసీ బ్యాంక్ ఖాతాల నిలిపివేత కారణంగా పార్టీ కార్యకలాపాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని, తక్షణ విచారణ అవసరమని ఆ పార్టీ తరఫు న్యాయవాదులు న్యాయస్థానాన్ని కోరారు. అయితే ఈ అంశంలో ఎలాంటి అత్యవసర పరిస్థితి కనిపించడం లేదని పేర్కొంటూ కోల్‌కతా హైకోర్టు వెంటనే విచారణ చేపట్టేందుకు నిరాకరించింది. ఈ కేసును విచారించిన జస్టిస్ అమృతా సిన్హా (గాఎతీఖు ాఆఅష్టు) సాధారణ లిస్టింగ్ ప్రక్రియ ప్రకారమే పిటిషన్ విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు.కేంద్ర దర్యాప్తు సంస్థల చర్యల నేపథ్యంలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు బ్యాంక్ ఖాతాలు స్తంభించిపోయాయి. ఖాతాలు ఫ్రీజ్ చేయడం వల్ల ఆ పార్టీ రోజువారీ కార్యకలాపాలు, ఉద్యోగుల చెల్లింపులు, సంస్థాగత వ్యయాలు, రాజకీయ కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన నిధుల వినియోగంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని టీఎంసీ న్యాయవాదులు వాదించారు. అయితే హైకోర్టు తక్షణ ఉపశమనం ఇవ్వడానికి నిరాకరించడంతో టీఎంసీ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. కేసు విచారణకు వచ్చే వరకు ఆ పార్టీ నేతలు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇదిలా ఉండగా, కోల్‌కతా హైకోర్టు నిర్ణయం నేపథ్యంలో తదుపరి న్యాయపరమైన అవకాశాలను పరిశీలిస్తున్న తృణమూల్ కాంగ్రెస్ నాయకత్వం, అవసరమైతే సుప్రీంకోర్టు (ాబజూతీవఎవ జశీబతీ)ను ఆశ్రయించే అంశంపై ఆలోచిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ వ్యవహారం పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ కేసు రెగ్యులర్ విచారణలో కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశంపై ఆసక్తి నెలకొంది.

## ఎమ్మెల్యే రాజాసింగ్‌కు భారీ ఊరట.. ఆ కేసులో నిర్దోషిగా ప్రకటించిన కోర్టు..

హైదరాబాద్,

2022 నాటి వివాదాస్పద వ్యాఖ్యల కేసులో గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే టీ రాజాసింగ్‌కు భారీ ఊరట లభించింది. ఆయనపై నమోదైన కేసును హైదరాబాద్ ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు కొట్టివేసింది. ఇరుపక్షాల వాదనలు, సాక్ష్యాధారాలను నిశితంగా పరిశీలించిన కోర్టు.. రాజాసింగ్‌పై మోపిన ఆరోపణలు ఏవీ సరైనవి కావని నిర్ధారించింది. ఈ నేపథ్యంలోనే రాజాసింగ్‌ను నిర్దోషిగా ప్రకటిస్తూ తుది తీర్పును వెలువరించింది.

కేసు వివరాలు..

2022, ఆగస్టు నెలలో హైదరాబాద్‌లో స్టాండప్ కమెడియన్ మునావర్ ఫారూఖీ షో నిర్వహించడాన్ని రాజాసింగ్ తీవ్రంగా వ్యతిరేకించారు. మునావర్ షోను నిరసిస్తూ యూట్యూబ్ ద్వారా ఒక వీడియోను విడుదల చేశారు. ఆ వీడియో దేశ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది. ఈ నేపథ్యంలోనే రాజాసింగ్ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారంటూ నగరంలోని పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు అందాయి. మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆయనపై ఐపీసీ సెక్షన్లు 153ఌా(ఛ)(ఎ), 295ఌా , 504, 505(2), 506 కింద కేసులు నమోదయ్యాయి.2022 ఆగస్టు 23వ తేదీన పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. అయితే, అరెస్ట్ ప్రక్రియలో పోలీసులు సరైన నిబంధనలు పాటించలేదంటూ స్థానిక కోర్టు రిమాండ్‌ను తిరస్కరించింది. ఆయనను వెంటనే విడుదల చేసింది. రాజాసింగ్ విడుదల తర్వాత నగరంలో తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారనే కారణంతో, అప్పటి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు 2022, ఆగస్టు 25వ తేదీన మంగళ్‌హాట్ పోలీసులు రాజాసింగ్‌పై పీడీ యాక్ట్ నమోదు చేశారు. దీంతో రాజాసింగ్ 77 రోజుల పాటు జైలులో ఉన్నారు.

## కేసీఆర్ రైతు బాంధువుడు.. మీరు ఎప్పటికీ రైతు ద్రోహే:

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టార్గెట్‌గా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. ఈరోజు(మంగళవారం) హైదరాబాద్ శిల్పకళా వేదికలో సీఎం రేవంత్ రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మాజీ మంత్రి విరుచుకుపడ్డారు. 30 నెలల పాలలో రూ.30 వేల కోట్ల రైతుభరోసా నిధులను ఎగ్గొటారని, పైగా సభల పేరుతో నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ఏకంగా నాలుగు సార్లు రైతు భరోసా నిధులను ఎగ్గొట్టారని ఆరోపించారు.

కేటీఆర్ పోస్ట్..

'మీ 30 నెలల ముదనష్టపు పాలనలో దాదాపు రూ.30 వేల కోట్ల రైతుభరోసా ఎగ్గొట్టడమే కాకుండా మళ్లీ సభల పేరిట నాటకాలు ఆడటానికి ఏమాత్రం సిగ్గనిపిస్తలేదా? గత రెండున్నరేళ్లలో ఎగ్గొట్టిందే ఎక్కువ అని 70 లక్షల మంది రైతులు శాపనార్థాలు పెడుతుంటే.. ఆశీర్వాద సభల పేరిట డ్రామాలా? కేవలం ఒక్క బటన్ నొక్కి వేయాల్సిన రైతుభరోసాకు కూడా బహిరంగ సభ పెట్టే.. నీ పీఆర్ స్టంట్లు చూసి రైతులు అసహ్యించుకుంటున్నారు. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా నాలుగుసార్లు రైతుభరోసా ఎగ్గొట్టిన మీ ద్రోహాన్ని రైతులు మరిచిపోతారని అనుకోవడం మీ అవివేకమే. ప్రతి ఎకరానికి ఏడాదికి రూ.15 వేలు ఇస్తానని గ్యారెంటీల గారడీ చేసి, చివరికి ఉన్నది ఊడగొట్టే దుస్థితి తెచ్చినందుకు ముందు ముక్కునేలకు రాయాలి. అరకొరగా ఒకటి, రెండు ఎకరాలకు వేసినట్టు చేసి చేతులు దులుపుకుంటున్న మీ పాపం మిమ్మల్ని నిరంతరం శాపంలా వెంటాడటం ఖాయం. ఇప్పటికే రూ.50 వేల కోట్లతో చేయాల్సిన రెండులక్షల రుణమాఫీని, చారాణా కూడా చేయకుండా అధికారంలోకి రాగానే అన్నదాత గొంతుకోశావు. 72 సార్లు నీ ఢిల్లీ టూర్లకు, పనికిరాని ఈ పబ్లిక్ మీటింగ్‌లకు పెడుతున్న కోట్ల రూపాయల ఖర్చును ఆదాచేసి ఉంటే రైతులకు పెట్టుబడి సాయం దక్కేది.

## వి.బి.జి. రాంజీ బిల్లును రద్దు చేయాలి.గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలి.

నాగారం:



కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదల జీవనోపాధికి ఆధారమైన ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే చర్యలను వెంటనే విరమించుకోవాలని, గ్రామీణ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న వి.బి.జి. రాంజీ బిల్లును తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దేవరకొండ యాదగిరి డిమాండ్ చేశారు. మంగళవారం దేశవ్యాప్త గ్రామీణ నిరసనలో భాగంగా సిఐటియు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని నాగారం గ్రామంలో గ్రామ పంచాయితీ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో కోట్లాది నిరుపేద కుటుంబాలకు ఉపాధి, ఆదాయ భరోసా కల్పిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని అమలు పరచడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పని దినాలను తగ్గించడం, నిధుల విడుదలలో జాప్యం, కూలీలకు వేతనాలు ఆలస్యంగా చెల్లించడం వంటి చర్యల వల్ల గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అదే సమయంలో వి.బి.జి. రాంజీ బిల్లు అమల్లోకి వస్తే గ్రామీణ ఉపాధి వ్యవస్థ మరింత దెబ్బతినే ప్రమాదం ఉందని, పేదలు, వ్యవసాయ కార్మికులు, చిన్న రైతుల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. జులై 1న జిల్లా వ్యాప్తంగా ఎంపీడీవో కార్యాలయాల ముందు జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమాల్లో గ్రామీణ కార్మికులు, రైతులు, కూలీలు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజాస్వామ్యవాదులు పెద్దఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు గట్టి హెచ్చరిక ఇవ్వాలని పిలుపునిచ్చారు.





నకిరేకల్ మండలం కడపర్తి గ్రామంలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ నేడు పదవీ విరమణ పొందుతున్న ఎర్ర యాదగిరి గారిని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ :-

“విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేసిన యాదగిరి గారి సేవలు ఆదర్శప్రాయం. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తున్నాను” అని కొనియాడారు.





నకిరేకల్ మండల మార్కెట్‌లో వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తూ నేడు పదవీ విరమణ పొందిన యాసారపు అంజయ్య గారిని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ :-

“ప్రభుత్వ సేవలో ఎన్నో సంవత్సరాలు నిబద్ధతతో, నిజాయితీగా విధులు నిర్వహించిన అంజయ్య గారి సేవలు అభినందనీయం. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నాను” అని తెలిపారు.





నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయంలో ా×= ప్రక్రియలో భాగంగా దీూాలతో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు, డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత గారు సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ :-

“ప్రతి బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి దీూాలు సమన్వయంతో పనిచేయాలి. ఓటరు జాబితా పరిశీలనలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి. అర్హులైన ప్రతి ఒక్కరి పేరును నమోదు చేయించేందుకు కృషి చేయాలి.

ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ పార్టీ కార్యక్రమాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లాలి” అని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, దీూాలు పాల్గన్నారు



# చర్యలు తీసుకోవాలి: ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్



**నల్లగొండ, జూన్ 30 (అన్వేషనేత్రం ప్రతినిధి ):**

మిర్యాలగూడ రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ మంగళవారం వార్షిక తనిఖీ నిర్వహించారు. పోలీసు శాఖ పరిపాలనా సామర్థ్యాన్ని మెరుగుపరచడం, కేసుల దర్యాప్తును వేగవంతం చేయడం లక్ష్యంగా ఈ తనిఖీ చేపట్టారు.

ఈ సందర్భంగా ఎస్పీ గ్రేవ్ కేసుల క్రైమ్ ఫైల్స్, పెండింగ్ కేసుల రికార్డులు, దర్యాప్తు పత్రాలను సమగ్రంగా పరిశీలించారు. హత్యలు, దోపిడీలు, మహిళలు మరియు చిన్నారులపై నేరాలు, సైబర్ క్రైమ్ వంటి కేసుల పురోగతిని సమీక్షించి, పెండింగ్ కేసులను త్వరితగతిన ఛేదించాలని అధికారులను ఆదేశించారు.

ప్రతి కేసులో శాస్త్రీయ ఆధారాలు, సాంకేతిక సాక్ష్యాలను సమర్థంగా సేకరించి నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలని, బాధితులకు సత్వర న్యాయం అందేలా నిర్దేశిత గడువులో కేసులు పూర్తి చేయాలని సూచించారు.

అలాగే సీసీటీఎన్ఎస్ నమోదు విధానం, డిజిటల్ రికార్డుల నిర్వహణ, కోర్టు కేసుల డిస్పోజల్ ఫాలోఅప్, వారెంట్ల అమలు తదితర అంశాలను కూడా సమీక్షించారు. అన్ని రికార్డులు ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు.

ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు అందుబాటులో ఉండాలని, పోలీసు శాఖపై ప్రజల విశ్వాసం పెరిగేలా పారదర్శకంగా పని చేయాలని ఎస్పీ సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం సహించబోమని స్పష్టం చేశారు.

ఈ తనిఖీలో మిర్యాలగూడ రూరల్ సీఐ పి.ఎన్.డి. ప్రసాద్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘన సన్మానం--జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



**నల్లగొండ, జూన్ 30 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

నల్లగొండ జిల్లా పోలీసు శాఖలో సుమారు 35 సంవత్సరాలపాటు అంకితభావంతో, నిజాయితీగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఎ.ఎస్.ఐలు చంద్రమోహన్, పండరయ్య, హెడ్ కానిస్టేబుళ్లు రమేష్, జానీ పాషా, కానిస్టేబుల్ నజీరుద్దీన్‌లకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఘన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ గారు పదవీ విరమణ పొందిన సిబ్బందిని శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి అభినందనలు తెలిపారు.

ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిన అత్యంత బాధ్యతాయుతమైన సేవా రంగమని పేర్కొన్నారు. ఇలాంటి కీలక విభాగంలో మూడు దశాబ్దాలకు పైగా ఎలాంటి మచ్చ లేకుండా, క్రమశిక్షణతో, నిబద్ధతతో సేవలు అందించి పదవీ విరమణ పొందడం గర్వకారణమని అన్నారు.

ప్రజాసేవ పట్ల అంకితభావం, విధినిర్వహణలో నిజాయితీ, సహచరులతో సమన్వయం, ఉన్నతాధికారుల ఆదేశాలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి విలువలను పాటించిన ఈ అధికారులు, సిబ్బంది యువ పోలీసులకు ఆదర్శంగా నిలుస్తారని ఆయన పేర్కొన్నారు.

పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమే కాకుండా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతంగా, ఆరోగ్యంగా, ఆనందంగా గడిపే కొత్త జీవితానికి నాంది అని ఎస్పీ అన్నారు. వారి భవిష్యత్ జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

అనంతరం పదవీ విరమణ పొందిన సిబ్బందిని జిల్లా ఎస్పీ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఏ.ఓ శివ ప్రసాద్, ఆర్.ఐ సంతోష్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు జయరాజు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొని వారికి ఘన వీడ్కోలు పలికారు.

# హాయత్‌నగర్ జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పుచ్చకాయల ఇందిరాకు ఘన వీడ్కోలు

**నల్లగొండ, జూన్ 30 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

హాయత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, తెలంగాణ శాసన మండలి చైర్మన్ ఓఎస్డీ గోవర్ధన్ రెడ్డి గారి సతీమణి శ్రీమతి పుచ్చకాయల ఇందిరా గారి పదవీవిరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సభ ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యారంగంలో శ్రీమతి ఇందిరా గారు అందించిన సేవలు ప్రశంసనీయమని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆమె చూపిన అంకితభావం ఆదర్శప్రాయమని కొనియాడారు. పదవీవిరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ గుత్తా అమిత్ రెడ్డి గారు, తెలంగాణ రాష్ట్ర రోడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీ మల్‌రెడ్డి రాం రెడ్డి గారు పాల్గొని, శ్రీమతి పుచ్చకాయల ఇందిరా గారిని ఘనంగా సన్మానించారు. ఆమె విద్యారంగానికి అందించిన విశిష్ట సేవలను కొనియాడుతూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీమతి ఇందిరా గారికి ఆప్యాయంగా వీడ్కోలు పలికారు. ఆమె పదవీవిరమణ జీవితం ఆయురారోగ్యాలు, ఆనందాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ వార్తకు పత్రికల్లో కనిపించే విధంగా ఆకర్షణీయమైన శీర్షిక కూడా ఇవ్వవచ్చు. ఉదాహరణకు: “విద్యాసేవకు ముగింపు కాదు.. కొత్త అధ్యాయానికి నాంది: పుచ్చకాయల ఇందిరాకు ఘన సన్మానం”.



# దిండి డివిజన్‌లో పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘన సన్మానం

**నల్లగొండ, జూన్ 30 (అన్వేషనేత్రం ప్రతినిధి) :**

నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ పరిధిలోని దిండి డివిజన్--8లో పదవీ విరమణ పొందిన సీనియర్ అసిస్టెంట్ శ్రీ పుల్లయ్య, రికార్డు అసిస్టెంట్ శ్రీమతి నర్గీస్‌లను అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీఎన్‌జీవోస్ కోశాధికారి, నీటిపారుదల శాఖ ఉద్యోగుల





సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేడి జయరావు జిల్లా టీఎన్‌జీవోస్ తరఫున వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగ జీవితంలో వారు అందించిన సేవలను కొనియాడుతూ, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ బి. రాములు, డీఏఓ మధుసూదన్, సూపరింటెండెంట్ జాఫర్ సాబ్, డీఈఈలు ప్రభాకర్, మనోహర్, శ్రీనివాసరావు, హనుమంతరావు, సీనియర్ అసిస్టెంట్ గోపాల్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు రాజేష్, నాగేశ్వరరావు, రవి తదితరులతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొని పదవీ విరమణ పొందిన ఉద్యోగులను అభినందించారు.






RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# విద్యాశాఖ మేల్కొనేది ఎన్నడు?




ఒకప్పుడు పిల్లల భవిష్యత్తును నిర్మించిన విద్య.. నేడు కుటుంబాల ఆర్థిక భవిష్యత్తునే పరీక్షించే వ్యవస్థగా మారుతోంది. ప్రతి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం తల్లిదండ్రులకు ఆనందం కంటే ఆందోళననే ఎక్కువగా మిగులుస్తోంది. దానిని నియంత్రణ లేని మార్కెట్ శక్తులకు వదిలేస్తే సమాజంలో ఆర్థిక అసమానతలు మరింత పెరుగుతాయని ఐక్యరాజ్యసమితి విద్యా నిపుణులు చాలాకాలంగా హెచ్చరిస్తున్నారు. యునెస్కో విడుదల చేసిన గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ నివేదికల ప్రకారం దక్షిణాసియా దేశాల్లో విద్య కోసం కుటుంబాలు స్వయంగా భరించాల్సిన వ్యయం గణనీయంగా పెరిగింది.

ప్రపంచ బ్యాంకు విద్యా ఆర్థిక విశ్లేషణలు కూడా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో విద్యారంగం క్రమంగా వాణిజ్యీకరణ వైపు సాగుతోందని సూచి స్తున్నాయి. ఈ ధోరణి తెలుగు రాష్ట్రాల్లోనూ కనిపిస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన ప్రతిసారీ ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల పెంపు మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద ఆర్థిక సవాలుగా మారుతోంది. ఒకప్పుడు సేవా రంగంగా భావించిన విద్య, ఇప్పుడు భారీ పెట్టుబడులు తిరిగే రంగంగా మారిందనే చర్చ కొనసాగుతోంది. విద్యాశాఖ పర్యవేక్షణ, ప్రభుత్వ నియంత్రణ, యాజమాన్యాల స్వేచ్ఛ మధ్య సమతుల్యత లోపిస్తోందా అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. ప్రైవేటు పాఠశాలల ఫీజుల నియంత్రణ కోసం గత దశాబ్దానికి పైగా వివిధ కమిటీలు ఏర్పాటు చేయబడినా, సమగ్ర చట్టపరమైన వ్యవస్థ ఇంకా అమలులోకి రాలేదనే అభిప్రాయాలు ఉన్నాయి. 2017లో ఏర్పాటైన ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ 2020లో సమర్పించిన నివేదికలో ఫీజుల పెంపుపై పరిమితులు విధించా లని సూచించింది. అనంతరం ఏర్పాటైన కమిటీలు కూడా నియంత్రణ వ్యవస్థ అవసరాన్ని ప్రస్తావించినప్ప టికీ, వాటి సిఫారసులు పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోలేదని పరిశీలకులు పేర్కొంటున్నారు. నేషనల్ శాంపిల్ సర్వే 80వ రౌండ్-2025 ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో ప్రైవేటు విద్యపై కుటుంబాల సగటు వార్షిక వ్యయం రూ.35,104 కాగా, పట్టణ ప్రాంతాల్లో అది రూ.41,475కు చేరింది. హైదరాబాద్లోని కొన్ని ప్రాంతాల్లో ఎల్కేజీ, యూకేజీ ప్రవేశాలకే రూ.2 లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇక ఆదిలాబా ద్, వరంగల్, ఖమ్మం, కరీంనగర్ వంటి నగరాల్లోని కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో రూ.65 వేల నుంచి రూ.1 లక్ష వరకు ఫీజులు అమలులో ఉన్నట్లు తెలుస్తోంది. ఫిన్లాండ్, సింగపూర్, బ్రిటన్ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రాథమిక విద్యను అత్యున్నత ప్రమాణాలతో, అందరికీ సమానంగా ఉచితంగా లేదా ప్రభుత్వ పూర్తి నియంత్రణలో అందించడం ఒక ప్రాథమిక సూత్రంగా కొనసాగుతోంది. అంతర్జాతీయ విద్యా ప్రమాణాల ప్రకారం తరగతి గది పరిమాణం, ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి, మానసిక వికాసానికి అవసరమైన క్రీడా వసతులు, అలాగే ప్రైవేట్ సంస్థల లాభాల శాతంపై కఠిన నియంత్రణ ఉంటుంది. కానీ మన దేశంలో, ముఖ్యంగా ప్రాంతీయ విద్యా రంగంలో 'ఇంటర్నేషనల్ స్కూల్' అనే బోర్డు చాలా సందర్భాల్లో ప్రచార సాధనంగా మాత్రమే మారుతోందనే విమర్శలు ఉన్నాయి. అంతర్జా తీయ విద్యా హక్కుల ఒప్పందాల ప్రకారం విద్యార్థిపై ఎలాంటి మానసిక లేదా ఆర్థిక వివక్ష చూపకూడదు. అయినప్పటికీ, క్షేత్రస్థాయిలో నాణ్యమైన విద్య పేరిట సామాన్య కుటుంబాలను విద్యకు దూరం చేస్తూ, విద్యను కార్పొరేట్ వ్యాపారంగా మార్చుతున్న ధోరణిపై అంతర్జాతీయ విద్యా వేదికలు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లోని కొన్ని ప్రైవేటు ప్లే స్కూళ్లు, ప్రీ-ప్రైమరీ, సీబీఎస్ఈ, ఇంటర్నేషనల్ పాఠశాలల్లో నిబంధనల అమలుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొన్ని విద్యాసంస్థల్లో అనుమతుల పరిధికి మించి తరగతులు నిర్వహిస్తున్నాయనే ఆరోపణలు, ఫిర్యాదులు అప్పుడప్పుడు వెలుగులోకి వస్తున్నాయి. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన జీవోలు, నిబంధనలు అన్ని చోట్ల ఒకే విధంగా అమలవడం లేదని పరిశీలనలు సూచిస్తున్నాయి. విదేశీ పెట్టుబడులు పెరగడంతో విద్యారంగంలో పోటీతో పాటు వాణిజ్య ధోరణి కూడా పెరిగిందనే విశ్లేషణలు ఉన్నాయి. జిల్లా స్థాయిలో పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. టెక్నో, ఈ-టెక్నో, ఒలింపి యాడ్, ఐఐటీ కాన్సెప్ట్ వంటి పేర్లతో ప్రచా రం చేస్తున్న కొన్ని పాఠశాలల్లో కనీస మౌలిక వసతులపైనా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జీవో నెం.88లో పేర్కొన్న ఆటస్థల నిబంధనలు, విద్యా హక్కు చట్టం లోని 25 శాతం ఉచిత సీట్ల నిబంధన, ఫీజుల వివరాల ప్రదర్శన వంటి అంశా లు అన్ని చోట్ల సమర్థవంతంగా అమలవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఈ అంశాలపై తల్లిదండ్రుల సంఘాలు, విద్యార్థి సంఘాలు తరచూ ఆందోళనలు వ్యక్తం చేస్తున్నాయి.

# బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభాలు 23 శాతం వృద్ధి

**ముంబయి :**

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 23 శాతం




వృద్ధితో రూ.1,633 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా నికర వడ్డీ ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలను నమోదు చేయగలిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,327 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.6,017 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూలో రూ.7,128 కోట్లకు పెరిగింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఎం స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్పిఎ) 1.72 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయం నాటికి 1.84 శాతం జిఎన్పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.2 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గాయి.

# రెండో రోజూ మార్కెట్లకు నష్టాలు

**ముంబయి :**

చైనా, అమెరికా మధ్య నెలకొన్న నూతన వాణిజ్య ఆందోళనలు, టారిఫ్ల పెంపు భయాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేస్తోన్నాయి. భారత ఆర్థిక వ్యవస్థలోనూ ఎలాంటి సానుకూల అంశాలు కానరాకపోవడంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టాలను చవి చూశాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 297 పాయింట్లు లేదా 0.36 శాతం పతనమై 82,030కు పడిపోయింది. అదే బాటలో ఎన్ఎస్ఇ నిఫ్టీ 81.85 పాయింట్లు లేదా 0.32 శాతం నష్టంతో 25,145 వద్ద ముగిసింది. బిఎస్ఇలో బజాజ్ ఫినాన్స్, ట్రెంట్, టాటా స్టీల్, బిఇఎల్ సూచీలు అధిక నష్టాలను చవి చూడగా.. టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంక్, పవర్ గ్రిడ్, హెచ్యుఎల్ సూచీలు లాభాలను ఆర్జించిన వాటిలో టాప్లో ఉన్నాయి. మిడ్క్యాప్ సూచీ 0.75 శాతం, స్మాల్ క్యాప్ 0.89 శాతం చొప్పున నష్టపోయాయి.

# రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఒల నియామకం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %ళౌరి% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా

చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఒగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ ఆలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ చైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఒగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్ఇన్లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్లో మేనేజ్మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చ్ టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్వర్క్ను కోట్ల హోమ్లకు విస్తరించారు. టిమొబైల్లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్ను అత్యంత నై పుణ్యవంతుడు,





అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు.

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ-పేపర్ చందా ఈ-పేపరు అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %యాశ్రీంశీ =ముఃం% – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఒగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఒగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్కు అమెరికా, బ్రిటన్, భారత్లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు చైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఒ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# రూపాయి చారిత్రాత్మక పతనం

## డాలర్తో పోల్చితే 88.80కు క్షీణత

**ముంబయి :**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్లో రూపాయి విలువ ఆల్టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్పై అమెరికా వేసిన భారీ టారిఫ్లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.



# హాలియా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ గారిని పరామర్శించిన కుందూరు రఘువీర్ రెడ్డి






" నాగార్జునసాగర్ నియోజకవర్గ హాలియా పట్టణం"

ఇటీవల తేదీ 19-06-2026 నాడు హైదరాబాద్ నుండి హాలియా వస్తుండగా మార్గం మధ్యలో
ూాదీజ దగ్గర రోడ్డు ప్రమాదంలో గాయపడి నల్గొండ సి.కే హాస్పిటల్ నందు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న
హాలియా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ గారిని పరామర్శించిన నల్గొండ పార్లమెంటు సభ్యులు
కుందూరు రఘువీర్ రెడ్డి గారు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ గారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నా నల్గొండ రైతన్నల కన్నీళ్లు తుడిచే సుదినం దగ్గరపడింది..దశాబ్దాల మీ నిరీక్షణకు,బీడువారిన భూములకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా మన ప్రభుత్వం అడుగులు వేస్తోంది..

ూాదీజ ఇది కేవలం ఒక ప్రాజెక్టు కాదు..ఇది నా జీవితాశయం,నా నల్గొండ గుండెచప్పుడు.. మీ అందరికీ ఒకటే మాట ఇస్తున్నా..2028 ఆగస్టు నాటికి,ప్రపంచంలోనే అత్యంత పొడవైన




సొరంగం ద్వారా మన నల్గొండ జిల్లాలోని 4 లక్షల ఎకరాలకు కృష్ణా జలాలను అందించి తీరుతాం..ఆకుపచ్చని నల్గొండను చూశాకే నేను విశ్రమిస్తాను..ఇది నా నేలకు,నా ప్రజలకు నేను ఇస్తున్న మాట..

# ఉప్పల్ నియోజకవర్గంలో ఎస్ఐఆర్‌పై అఖిలపక్ష సమీక్షా సమావేశం

ఉప్పల్ జోనల్ కార్యాలయంలో కీలక సమావేశం
జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ శ్రీమతి రాధికా గుప్తా గారి ఆధ్వర్యంలో, ఉప్పల్ డిప్యూటీ





కమిషనర్ శ్రీ ఆనంద్ గారి సమక్షంలో ఎస్ఐఆర్ (ూ×=) ప్రక్రియపై అన్ని రాజకీయ పార్టీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజల సమస్యలపై విస్తృత చర్చ
క్షేత్రస్థాయిలో ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ అభిప్రాయాలు, సూచనలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

కాంగ్రెస్ పార్టీ తరఫున
ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ మందుముల పరమేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ తరఫున: హెచ్.ఆర్. మోహన్ -- అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా
ఆగం రెడ్డి -- సీనియర్ కాంగ్రెస్ నాయకులు
లింగంపల్లి రామకృష్ణ -- ఉప్పల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్
ఇతర కాంగ్రెస్ నాయకులు
సమావేశంలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రధాన డిమాండ్
ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి.
ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, సమర్థవంతంగా ఎస్ఐఆర్ ప్రక్రియను అమలు చేయాలి. ప్రజల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ప్రజల హక్కుల పరిరక్షణే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం!


# డాక్టర్ బరిగెల శివకు డాక్టర్ సుగుణకర్ రాజ్ ఘన సన్మానం

జై భీమ్ శాలువాతో సత్కారం సబ్‌మరినర్ పెన్నులను జ్ఞాపికగా బహుకరణ

జనగాం(

జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ బరిగెల శివ మర్యాదపూర్వకంగా ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ సుగుణకర్ రాజ్ గారిని వారి నివాసంలో కలిసి ఆత్మీయంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సుగుణకర్ రాజ్ డాక్టర్ బరిగెల శివ గారిని జై భీమ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రేమతో సబ్‌మరినర్ పెన్నులను జ్ఞాపికగా బహుమతిగా అందజేశారు. ఈ ఆత్మీయ భేటీలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, సామాజిక న్యాయం, దళిత--బహుజన సమాజ అభ్యున్నతి,విద్యా వికాసం, యువతలో చైతన్యం వంటి పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ భేటీ పరస్పర గౌరవానికి, ఆత్మీయతకు,సామాజిక సేవ పట్ల ఉన్న నిబద్ధతకు ప్రతీకగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో రవి,సాయి, వెంకట్, తదితరులు పాలొగొన్నారు






# సీసీ కెమెరాలు రక్షణ నేత్రాలు

## అన్ని వేళల్లో కాపుగాస్తుంది సీసీ కెమెరా

## ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు

ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా గ్రామానికి రక్షణ నేత్రాలుగా







ఉపయోగపడుతాయని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు అన్నారు. మంగళవారం ఐలాపురం గ్రామంలోని ఫ్లై ఓవర్ క్రింద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను డిఎస్పీ ప్రసన్న కుమార్ గారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి గారు మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడుతాయన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, నేరాలు జరిగినప్పుడు కెమెరాల ద్వారా గుర్తించడం సులభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ రాజశేఖర్, చివ్వేంల ఎస్సై మహేష్, చివ్వేంల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, ఐలాపురం గ్రామ సర్పంచ్ నక్క పద్మ వెంకటేశ్వర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఏలిమినేటి అభినయ్ నాయుడు, జిల్లా కాంగ్రెస్ సేవదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగు నాయక్, పడిదల రవి తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికి నా నమస్కారం .. ????



ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ గారు..

తేదీ :జూలై 01 వ తారీకు నాడు అనగా బుధవారం రోజున ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ గారి ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద మధ్యాహ్నం 03.00 గంటలకు గాను ములుగు, మల్లంపల్లి, గోవిందరావ్ పేట, వెంకటాపూర్, కొత్తగూడ, గంగారాం మండలాలకు గాను, అదేవిధంగా సాయంత్రం 04.00 గంటలకు గాను మంగపేట, ఏటూరునాగారం, తాడ్వాయి, కన్నాయిగూడెం, మండలాల లోనీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఒ దీూా (బూత్ లెవల్ ఏజెంట్ ) ల సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి ఒ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారు, భద్రాచలం శాసనసభ సభ్యులు తెల్లం వెంకట్రావ్ గారు, ములుగు జిల్లా (దీూా) ఇంచార్జి ఐతే ప్రకాష్ రెడ్డి గార్లు హాజరు కానున్న ఈ సందర్భంగా ములుగు నియోజకవర్గం లోని అన్ని మండలాల అధ్యక్షులు ఒ అన్ని బూత్ ల ఏజెంట్ లు తప్పకుండ హాజరు కావాలి అని కోరుకుంటూ..

మీ.
సోదరులు
పైడాకుల అశోక్
ములుగు జిల్లా
కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు




పాలకుర్తి ప్రస్తుత భవిష్యత్తు అభివృద్ధి కోసం పాలకుర్తి శాసనసభ్యురాలు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ యశస్విని రెడ్డి




# ఎంసీ ఆర్ హెచ్ ఆర్ డి బోధి పెవిలియన్ లో యాదగిరి గుట్ట ఆలయ అభివృద్ధి పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష.

హాజరైన రాజ్య సభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి,ఎంపీ లు చామల కిరణ్ కుమార్



రెడ్డి,కుందూరు రఘువీర్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,ఎంఎల్ ఏ కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జయేష్ రంజన్,
దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి
శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్
ఎం. హనుమంతరావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సీఎంఓ సెక్రటరీ మానిక్ రాజ్,సీఎంఓ ఓఎస్డీ వేముల శ్రీనివాసులు,యాదాద్రి జిల్లా ఉన్నతాధికారులు,ఆలయ అధికారులు

యాదగిరి గుట్ట లో హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ కోసం మార్కెట్ రేట్ ప్రకారం భూమి కేటాయించాలి వివిధ మతాలకు భూముల కేటాయింపు పైన ఒక విధానం రూపొందించాలి .కుల సంఘాలకు స్థలం కేటాయింపు పైన స్పష్టమైన నిబంధనల తో కూడిన విధానం తయారుచేయాలి..భూమి యాజమాన్యపు హక్కులు టెంపుల్ వద్దనే ఉండాలి..భూముల కేటాయింపు పైన తిరుమల అనుసరిస్తున్న విధానాన్ని అధ్యయనం చేయాలి..గుట్ట పైన గెస్ట్ హౌస్ ల నిర్మాణం కోసం ముందుకు వచ్చిన వాళ్ల జాబితా రూపొందించాలి..విడతల వారీగా గెస్ట్ హౌస్ ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలి..గెస్ట్ హౌస్ ల నిర్మాణం పైన తిరుమల మోడల్ ను అనుసరించాలి..భూ సేకరణ కోసం తక్షణమే నిధులు మంజూరు చేయాలి..యాదగిరి గుట్ట ఆలయం నిర్మాణం పైన ఇంజనీర్ల కమిటీ ఇచ్చిన నివేదిక పైన అధ్యయనంచేసి వారం లో నివేదిక ఇవ్వాలి..పబ్లిక్ ప్రైవేట్ విధానం లో టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేయాలి..

# జిల్లా వ్యాప్తంగా బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కళాశాలల బంద్ విజయవంతం

**ఫీజు బకాయిలు విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్**

**అయితగోని జనార్ధన్ గౌడ్**

**నల్లగొండ, జూన్ 30 (అన్వేషనేత్రం ప్రతినిధి ):**

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేసి, పెండింగ్‌లో ఉన్న విద్యార్థి సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని బీసీ విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన కళాశాలల బంద్ విజయవంతమైందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. బంద్‌కు సహకరించిన కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు, ప్రజాసంఘాల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.10 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, గురుకుల పాఠశాలలు, కళాశాలలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎలాంటి మార్పులు లేకుండా యథావిధిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం. 8, 9 వల్ల విద్యార్థుల్లో గందరగోళం నెలకొందని పేర్కొంటూ, వాటిని వెంటనే రద్దు చేసి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి చట్టబద్ధ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

ఇంజినీరింగ్, ఫార్మసీ, డిగ్రీ, పీజీ తదితర కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఫీజు బకాయిల కారణంగా కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. దీంతో వేలాది మంది ఉద్యోగాలు, ఉన్నత విద్య అవకాశాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌లో బీసీ, ఈబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయకుండా గత 18 ఏళ్లుగా అమలులో ఉన్న విధానాన్నే కొనసాగించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకుండా తక్షణమే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని అన్నారు.

విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే జూలై మొదటి వారంలో హైదరాబాద్‌లో ఐదు లక్షల మంది విద్యార్థులతో భారీ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రజక అభివృద్ధి సంస్థ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు సతీష్, విద్యార్థి సంఘం నాయకులు కొంపల్లి రామన్న గౌడ్, అనంత నాగరాజు గౌడ్, గడగోజు విజయాచారి, నాగేష్, హరిప్రసాద్, కృష్ణ, మహేష్, శివ, మధు, మల్లేష్, నరేష్, పృథ్వీరాజ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.





ఈరోజు కొండాదంపతుల ఆదేశానుసారం, గోపాల నవీన్ రాజు అన్న గారి ఆధ్వర్యంలో 20వ డివిజన్ లోని 85వ బూతులో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ పత్రములను ఇంటింటికి చేరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ దీూాడబ్లాక్ 85వ బూత్ లెవెల్ ఏజెంట్ పాలుగొనడం జరిగింది.




# హార్దిక శుభాకాంక్షలు

పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు మరియు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గార్ల ఆశీస్సులతో పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షులుగా ఎన్నికైన కోరిపల్లి గ్రామ సర్పంచ్ శ్రీ రంగు మురళి గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు.మీ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని, కార్యకర్తలను సమన్వయం చేస్తూ ప్రజాసేవలో విశిష్ట సేవలందించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ మరోసారి హార్దిక అభినందనలు, శుభాకాంక్షలు.

# రైతన్నకు అండగా తెలంగాణ ప్రభుత్వం

రేపటి నుంచి వానాకాలం రైతు భరోసా పంపిణీ ప్రారంభం!

హైదరాబాద్ శిల్పకళా వేదికలో రైతు భరోసా పంపిణీ సదస్సులి

రైతుల పెట్టుబడి సాయానికి రూ.9,000 కోట్లు విడుదలలి

జూలై 15లోపు అర్హులైన రైతులందరి ఖాతాల్లో రైతు భరోసా నిధులు పూర్తిగా జమ చేసేలా ప్రభుత్వం ప్రణాళికలి

రైతు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తెలంగాణ ప్రభుత్వం.లి

అనుమాండ్ల తిరుపతి రెడ్డి
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ - తొర్రూరు






# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు.

హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ





విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై ముఖ్యమంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా గంధమల్ల,బస్వపూర్ రిజర్వాయర్ నిర్మాణం కోసం చేపట్టిన భూసేకరణ లో భూమి కోల్పోయిన రైతులకు త్వరలోనే నిధుల విడుదల చేస్తామని సీఎం గారు హామీ ఇచ్చినట్లు . అదేవిధంగా౸ణా లో భూములు కోల్పోయిన వారికి కూడా న్యాయం చేస్తామని తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో ముఖ్యమైన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకొని వెళ్లగా ప్రత్యేక మైన నిధులు ఇచ్చి. ఆలేరు నియోజకవర్గన్నీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపినట్లు బీర్ల అయిలయ్య గారు తెలిపారు. నియోజకవర్గంలో చేపట్టాల్సిన రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్యా మరియు వైద్య రంగాల అభివృద్ధి, సాగునీటి వసతుల మెరుగుదలతో పాటు ప్రజలకు మరింత మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాల అమలుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ భేటీ సానుకూల వాతావరణంలో కొనసాగగా, ఆలేరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని శ్రీ బీర్ల అయిలయ్య గారు పేర్కొన్నారు.

# ప్రజా సంక్షేమమే బలం..లాభాల పథంలో దూసుకెళ్తున్న టీజీఎస్ఆర్టీసీ:చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్,రాష్ట్ర కాంగ్రెస్ మహిళా విభాగం,తెలంగాణ.

**హైదరాబాద్, జూన్ 30:**

ప్రజా ప్రభుత్వ సంక్షేమ విధానాలు, సమర్థవంతమైన పరిపాలన, వ్యయ నియంత్రణ చర్యల ఫలితంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) చరిత్రలోనే అత్యుత్తమ ఆర్థిక ఫలితాలను సాధించిందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో టీజీఎస్ఆర్టీసీ తొలిసారిగా రూ. 1,059 కోట్లకు పైగా రికార్డు స్థాయి లాభాలను నమోదు చేయడం రాష్ట్ర ప్రజలకు గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కారణంగా మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరగడంతో పాటు సంస్థ ఆదాయం కూడా బలపడిందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవలను విస్తరించడం, ప్రభుత్వ సహకారం, సమర్థమైన నిర్వహణ, వ్యయ నియంత్రణ చర్యలు



టీజీఎస్ఆర్టీసీని ఆర్థికంగా మరింత పటిష్ఠం చేశాయని ఆమె అన్నారు. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తూనే సంస్థను లాభాల బాటలో నడిపించడం ప్రజా ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు. అదేవిధంగా 2026-27 ఆర్థిక సంవత్సరంలో రూ. 1,118.86 కోట్ల మిగులు సాధించే లక్ష్యంతో టీజీఎస్ఆర్టీసీ ప్రణాళికలు రూపొందించడం అభినందనీయమని ఆమె అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఆధునిక సేవలు అందిస్తూ ప్రజలకు మరింత చేరువయ్యేలా సంస్థ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సమర్థవంతమైన పరిపాలన కలిసివస్తే ప్రభుత్వ రంగ సంస్థలు కూడా లాభదాయకంగా మారగలవని టీజీఎస్ఆర్టీసీ నిరూపించిందని శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.





సూర్యాపేట జిల్లా కేంద్రంలో మరియు తుంగతుర్తి అసెంబ్లీ కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గౌరవ శ్రీ ఇబ్రం శేఖర్ అన్న గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ ఇన్చార్జి స్టాలిన్ గారు, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర రాంబాబు గారు, తుంగతుర్తి అసెంబ్లీ అధ్యక్షులు చెరుకుపల్లి లక్ష్మణ్ గారు, సూర్యాపేట అసెంబ్లీ అధ్యక్షులు చింత నవీన్ గారు, జిల్లా నాయకులు సైదులు గారు, తుంగతుర్తి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఇందనూరు యాదగిరి గారు, సూర్యాపేట అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శైలజ గారు,అసెంబ్లీ నాయకులు రణపంగ ప్రభాకర్, నరేష్, ప్రశాంత్, మహేష్, కరుణ తదితరులు పాల్గొన్నారు.

ఎర్ర రాంబాబు
సూర్యాపేట జిల్లా అధ్యక్షులు
వార్డు మెంబర్
సెల్:-9701025246

# హబ్సీగూడలో జోరుగా ఆరో రోజు ఎస్ఐఆర్ ప్రక్రియ

## మందుముల పరమేశ్వర్ రెడ్డి గారి ఆదేశాలతో దిగ్విజయంగా జరుగుతున్న ప్రాసెస్

## వివిధ బూత్‌లలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన కంది శ్రవణ్ రెడ్డి గారు

హబ్సీగూడ డివిజన్‌లో ఆరో రోజు ఎస్ఐఆర్ ప్రక్రియ దిగ్విజయంగా కొనసాగుతోంది. బీఎల్ఓ ఆఫీసర్లతో పాటు కాంగ్రెస్ బీఎల్ఏలు ఇంటింటికీ తిరిగి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫామ్‌లు అందజేస్తున్నారు. ఫామ్‌లను నింపాల్సిన విధానంపై ఓటర్లకు క్షుణ్ణంగా వివరిస్తున్నారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, హబ్సీగూడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి గారు స్వయంగా ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. అర్హత గల ఏ ఒక్కరి ఓటును తొలగించొద్దని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్‌౼ా బ్లాక్ సెక్రటరీ, బూత్ నంబర్ 249 బీఎల్ఏ మురళీ కృష్ణ ముదిరాజ్, బూత్ ఇన్‌ఛార్జ్, బూత్ నంబర్ 250 బీఎల్ఏ గుండు రాజన్న, బూత్ నంబర్ 245 బీఎల్ఏ మాలు నాయక్, బూత్ నంబర్ 248 బీఎల్ఏ శివ కుమార్, బూత్ నంబర్ 243 బీఎల్ఏ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.







# రైతు బరోసా -- రైతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా




ప్రతి రైతు కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తోంది.
సాగుకు అనువైన ప్రతి ఎకరానికి ఆర్థిక సహాయం.
జూలై 15లోపు రైతుల ఖాతాల్లోకి విడతల వారీగా నిధులు జమ.
రైతుల సంక్షేమమే లక్ష్యంగా రైతు అనుకూల పాలన.
"అన్నదాత సుఖీభవ -- రైతే దేశానికి వెన్నెముక" అనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధికి కట్టుబడి ఉంది.
"నాగార్జున సాగర్ శాసనసభ్యులు జయవీర్ రెడ్డి"
జై రైతన్న
జై తెలంగాణ







మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ గారు,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి గారి తో కలసి రామంతపూర్ (కాంటెస్టెడ్ కార్పొరేటర్) కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడ బోయిన గిరిబాబు, డివిజన్ అధ్యక్షులు ఎండి రఫీక్ మంగళవారం ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో రామంతాపూర్ డివిజన్ ఇంద్రానగర్ కాలనీలో ఇంటింటికీ తిరుగుతున్న బూత్ స్థాయి అధికారులను (దీూా )లను కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ గారు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది సామాన్యుడికి ఉన్న అతిపెద్ద ఆయుధమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి మరియు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ శ్రేణులు ఈ ప్రక్రియలో పూర్తి బాధ్యతతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ూ×= ప్రక్రియ ద్వారా అర్హులైన, నిజమైన ఒక్క ఓటరు పేరు కూడా పొరపాటున ఓటర్ల జాబితా నుండి తొలగిపోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమం లో రామంతపూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు సంధ్య రాణి, సీనియర్ నాయకులు ఎం.డి.తోఫిక్, జలీల్ పాషా, పూస సత్తయ్య,బాలరాజ్, నర్ల అశోక్, ఎర్వ అశోక్, గరికి సుధాకర్, శ్రీనివాస్ యాదవ్, లింగం అన్న మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక




# మెస్సీ పేరు వినగానే అసహానం!

ఫిఫా వరల్డ్ కప్ 2026లో పోర్చుగల్ స్టార్ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డో సరికొత్త రికార్డులతో దూసుకుపోతున్నాడు. ఉజ్బెకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో పోర్చుగల్ 5–0 తేడాతో ఘనవిజయం సాధించగా.. రొనాల్డో రెండు అద్భుతమైన గోల్స్ చేశాడు. ఈ గోల్స్‌తో ఆరు వేర్వేరు ప్రపంచకప్‌లలో గోల్స్ చేసిన ప్రపంచంలోనే ఏకైక ఆటగాడిగా క్రిస్టియానో రొనాల్డో చరిత్ర సృష్టించాడు. అంతే కాకుండా వరల్డ్ కప్‌లలో పోర్చుగల్ తరఫున అత్యధిక గోల్స్ (10) చేసిన ఆటగాడిగా కూడా రికార్డు సాధించాడు. అయితే ఈ చారిత్రాత్మక విజయం తర్వాత మీడియా సమావేశంలో చోటుచేసుకున్న ఓ సంఘటన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.మ్యాచ్ ముగిసిన అనంతరం 'మిక్సడ్ జోన్' ఇంటర్వ్యూలో క్రిస్టియానో రొనాల్డో మీడియాతో మాట్లాడుతుండగా.. ఒక స్పానిష్ జర్నలిస్ట్ అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ, కిలియన్ ఎంబాపేల గురించి ప్రశ్నించడం ప్రారంభించారు. అయితే ఆ ప్రశ్న పూర్తిగా ముగియక ముందే రొనాల్డో తీవ్ర అసహనానికి గురయ్యారు. జర్నలిస్ట్ వైపు నుంచి ముఖం తిప్పేసుకుని, పక్కనే ఉన్న మరో రిపోర్టర్ వైపు సైగ చేస్తూ తదుపరి ప్రశ్న అడగాలని కోరాడు. దీంతో సదరు రిపోర్టర్ తన ప్రశ్నను మధ్యలోనే ఆపేయాల్సి వచ్చింది. నాకౌట్ రౌండ్‌లో పోర్చుగల్, అర్జెంటీనా జట్లు తలపడే అవకాశం ఉందనే అంశంపై జర్నలిస్టులు ప్రశ్నించగా.. రొనాల్డో కొంతమేర స్పందించాడు. "దీనికి ఏం సమాధానం చెప్పాలో నాకు తెలియడం లేదు. ఈ ప్రశ్నకు పెద్దగా అర్థం లేదు, కానీ ఒకవేళ ఆ మ్యాచ్ జరిగితే మాత్రం చాలా అద్భుతంగా ఉంటుంది" అని రొనాల్డో అన్నాడు. అయితే ఆ తర్వాత కూడా జర్నలిస్టులు మెస్సీ చేసిన గోల్స్ గురించి పదే పదే ప్రశ్నించడంతో రొనాల్డోకు కోపం నశాలానికి అంటింది. "నాకు ఇతరుల గురించి ఎలాంటి పట్టింపు లేదు, అక్కడ ఎంబాపే కూడా గోల్స్ చేశాడు" అని కోపంగా సమాధానమిస్తూ ఇంటర్వ్యూ మధ్యలోనే అక్కడి నుంచి వెళ్లిపోయాడు. క్రిస్టియానో రొనాల్డో, లియోనెల్ మెస్సీల మధ్య మైదానంలో ఉన్న పంతం, పోటీ ఈనాటిది కాదు. గత రెండు దశాబ్దాలుగా వీరిద్దరిలో అత్యుత్తమ ఆటగాడు ఎవరనే అంశంపై ఫుట్‌బాల్ ప్రపంచంలో నిరంతరం చర్చ జరుగుతూనే ఉంది. ముఖ్యంగా 2009 నుంచి 2018 మధ్య కాలంలో రొనాల్డో రియల్ మాడ్రిడ్‌కు, మెస్సీ బార్సిలోనా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ స్పానిష్ లీగ్ 'లా లిగా'లో ఆడినప్పుడు వీరి మధ్య పోటీ పీక్స్‌కు చేరింది. ఇప్పటికీ వీరిద్దరి అభిమానులు సామాజిక మాధ్యమాలలో ఒకరినొకరు ట్రోల్ చేసుకుంటూనే ఉంటారు. రొనాల్డో తాజా ప్రవర్తనతో మైదానం వెలుపల కూడా వీరి మధ్య ఉన్న రైవల్రీ మరోసారి స్పష్టమైంది.







# సన్‌రైజర్స్ హైదరాబాద్‌లోకి నూర్ అహ్మాద్


ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందే ఆటగాళ్ల బదిలీల వ్యవహారం క్రికెట్ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్సీ పదవి నుంచి తప్పుకున్న రిషబ్ పంత్ తిరిగి ఢిల్లీ క్యాపిటల్స్‌కు వెళ్తుండటం.. బదులుగా కుల్దీప్ యాదవ్ లక్నో జట్టులోకి వస్తున్నాడనే వార్తలతో ట్రేడింగ్ మార్కెట్ ఇప్పటికే వేడెక్కింది. ఈ క్రమంలోనే సీఎస్కే స్టార్ స్పిన్నర్ ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన నూర్ అహ్మద్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులోకి ట్రేడ్ చేయబోతున్నారంటూ ఎక్స్ వేదికగా ఓ వార్త తెగ వైరల్ అవుతోంది. వైరల్ అవుతున్న సోషల్ మీడియా పోస్టుల ప్రకారం.. సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం తమ జట్టులోకి ఓ మంచి స్పిన్నర్‌ను తీసుకోవాలని గట్టిగా ప్రయత్నిస్తోందని.. అందులో భాగంగానే సీఎస్కే స్పిన్నర్ నూర్ అహ్మద్ ప్రదర్శన పట్ల ఆరెంజ్ ఆర్మీ యాజమాన్యం ఎంతో నమ్మకంతో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

# 15మందితో టీమిండియా వన్డే ప్రపంచకప్ 2027 స్క్వాడ్..

వన్డే ప్రపంచకప్ 2027 లక్ష్యంగా టీమిండియా ఇప్పటి నుంచే సరికొత్త వ్యూహాలకు పదును పెడుతోంది. త్వరలో ఇంగ్లాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్ కోసం ప్రకటించిన జట్టును పరిశీలిస్తే.. రాబోయే ప్రపంచకప్‌లో భారత్ తరఫున బరిలోకి దిగే 15 మంది ఆటగాళ్లు ఎవరనేదానిపై ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, సెలెక్టర్లు ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి ఇంగ్లాండ్ పర్యటన కోసం బలిష్టమైన వన్డే జట్టును ప్రకటించింది. జూలై 19 నుంచి ప్రారంభం కానున్న ఈ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కేవలం ద్వైపాక్షిక సమరం మాత్రమే కాదు.. రాబోయే 2027 వన్డే ప్రపంచకప్‌నకు పునాది అని విశ్లేషకులు భావిస్తున్నారు. జట్టులో సీనియర్ల పునరాగమనం, కుర్రాళ్ళకు దక్కిన అవకాశాలను బట్టి చూస్తే, రాబోయే నాలుగేళ్ల పాటు వన్డేల్లో కొనసాగే కోర్ టీమ్ ఇదేనని స్పష్టమవుతోంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ పర్యవేక్షణలో సెలెక్షన్ కమిటీ దీర్ఘకాలిక ప్రణాళికతోనే ఈ అడుగులు వేసింది. ఈ సిరీస్ కోసం భారత జట్టులోకి రన్‌మెషీన్ విరాట్ కోహ్లీ తిరిగి వచ్చారు. అయితే, అఫ్ఘానిస్తాన్‌తో జరిగిన వన్డేలో కేవలం 86 బంతుల్లో 110 పరుగులతో అద్భుత శతకం బాదిన యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు ఈ జట్టులో చోటు దక్కకపోవడం గమనార్హం. జైస్వాల్ స్థానంలోనే కోహ్లీ జట్టులోకి వచ్చారు. వీరితో పాటు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా, ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ కూడా జట్టులోకి తిరిగొచ్చారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక




# వెండితెరపైకి వస్తోన్న మిర్జాపూర్

అత్యంత ప్రజాదరణ పొందిన క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్ 'మిర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై అలరించడానికి సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో మూడు సీజన్ల పాటు ఓటీటీ ప్రేక్షకులను అలరించిన ఈ సిరీస్, ఇప్పుడు 'మిర్జాపూర్: ది మూవీ' పేరుతో భారీ ఫీచర్ ఫిల్మ్‌గా రాబోతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సినిమాకు సంబంధించిన అధికారిక టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్‌లో పంకజ్ త్రిపాఠి కాలీన్ భయ్యాగా, అలీ ఫజల్ గుడ్డూ భయ్యాగా, దివ్యేందు మున్నా భయ్యాగా తమ ఐకానిక్ పాత్రల్లో మళ్లీ కనిపించి అభిమానులను అలరించారు. మరోవైపు ఈ చిత్రంలో రవి కిషన్, పంచాయత్ ఫేమ్ జితేంద్ర కుమార్ కీలక పాత్రల్లో ఎంట్రీ ఇస్తూ మరింత ఆసక్తిని పెంచుతున్నారు. రెండు నిమిషాల కంటే ఎక్కువ నిడివి ఉన్న ఈ టీజర్ పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తూ, మరింత భారీ యాక్షన్ మరియు పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో సాగింది. ఈ సారి కేవలం మిర్జాపూర్ గద్దె కోసమే కాకుండా అధికారం కోసం కూడా యుద్ధం జరగబోతోందని టీజర్‌తో స్పష్టమవుతుంది. ఈ చిత్రం సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. కేవలం హిందీలోనే కాకుండా ఇతర భాషలో కూడా థియేటర్లలో విడుదలరాబోతున్నట్లు తెలుస్తుంది.


# ఆదర్శ కుటుంబం ఆలస్యం అవుతోందా ?

విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న క్రేజీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47. సితార ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ సినిమాను అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా విడుదల చేయబోతున్నట్లు ఇటీవల వార్తలు వినిపించాయి. కానీ పరిస్థితులు చూస్తుంటే అందుకు అనుగుణంగా లేవు అనే టాక్ వినిపిస్తోంది. ఫిల్మ్ నగర్ వర్గాల్లో ఈ సినిమా విడుదలపై ఒక షాకింగ్ గాసిప్ గట్టిగా వినిపిస్తోంది. ఈ మోస్ట్ అవేటెడ్ మూవీ అనుకున్న సమయానికి రావడం లేదని వాయిదా పడే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని టాక్ నడుస్తోంది. ఈ సినిమా షూటింగ్ లో కొన్ని అవాంతరాలు ఎదురయ్యాయని, కొన్ని సీన్స్ రీ షూట్ చేస్తున్నారని అక్టోబర్ 2లు షూటింగ్ ఫినిష్ అయ్యే అవకాశం లేదని టాక్. ఒకవేళ ఈ అక్టోబర్ లాంగ్ వీకెండ్ డేట్‌ను గనుక మేకర్స్ మిస్ చేసుకుంటే.. ఆ తర్వాత ఈ ఏడాదిలో సరైన విండో దొరకడం కష్టమేనని ఇండస్ట్రీ విశ్లేషకులు భావిస్తున్నారు. అదే జరిగితే, 'ఎకె 47' చిత్రాన్ని ఏకంగా 2027 సమ్మర్ సీజన్‌కు మాత్రమే పోస్ట్‌పోన్ చేసే అవకాశాలు ఉన్నట్లు గట్టిగా ప్రచారం సాగుతోంది. అయితే ఈ గాసిప్స్ పై ప్రొడక్షన్ హౌస్ నుండి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు అలాగే ఖండించలేదు. దీంతో వెంకీ ఫ్యాన్స్ కాస్త కంగారు పడుతున్నారు. మరి ఈ క్రేజీ ప్రాజెక్ట్ అనుకున్న సమయానికే వస్తుందా లేదా లాంగ్ డిలే అవుతుందా అనేది తెలియాలంటే మేకర్స్ క్లారిటీ ఇచ్చే వరకు వేచి చూడాల్సిందే.




# వారసత్వం ఉన్నా...కష్టపడితేనే ఫలితం

సినిమా నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ.. ప్రేక్షకులు ఎప్పుడూ నటుడి నటను చూసే ఆదరిస్తారని రామ్ చరణ్ అన్నారు. తాజాగా ఆయన 'రిపబ్లిక్ సమ్మిట్'లో పాల్గొని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. బిజినెస్ భాషలో చెప్పాలంటే.. 'పెద్ది' సినిమా తన కెరీర్‌కు బెస్ట్ 'స్టార్టప్' లాంటిదని వెల్లడించారు. నా చిన్నప్పుడు దర్శకులు, నిర్మాతలు 'మీ నాన్న కంటే బాగా చేయాలి' అని చెప్పినప్పుడు బాధ్యతగా అనిపించేది. నేను ఆ ఒత్తిడిని పెద్దగా పట్టించుకోలేదు. మా నాన్న ఇంట్లో సరదాగా ఉంటారు. మా డైనింగ్ టేబుల్ మీద సినిమా చర్చలు, స్టార్డమ్ ముచ్చట్లు ఎప్పుడూ రానిచ్చేవారు కాదు. సినిమా నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి రావడం వల్ల త్వరగా ఒక మంచి వేదిక దొరుకుతుందనేది నిజమే.. కానీ, ప్రేక్షకులు మనల్ని ఎవరి వారసుడు అని చూడరు.. మొదటి సినిమా తర్వాత కేవలం మన కష్టం, నిజాయతీ మాత్రమే చూస్తారు. నా 15 ఏళ్ల కెరీర్‌లో ఆయన నాకు ఎప్పుడూ నటన పరంగా ఫీడ్‌బ్యాక్ ఇవ్వలేదు. నన్ను వేలు పట్టి నడిపించలేదు. కానీ క్రమశిక్షణ విషయంలో ఆయనే నాకు స్ఫూర్తి అని చెప్పారు. ఓటీటీల ట్రెండ్ గురించి మాట్లాడుతూ.. థియేటర్లు, ఓటీటీలు రెండూ ఒకదానికొకటి సాయం చేసుకుంటూ ముందుకు సాగాలి.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434